# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 424 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.29.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## మధిర త్వరలో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లుభట్టి



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జులై 28**

ఖమ్మం జిల్లా మధిర శాసన సభ్యులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం త్వరలో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయబోతున్నామని వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బడ్జెట్ నిధుల పెంపుపై పరిశీలిస్తున్నాం సీతక్క



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 28**

తెలంగాణ : గిరిజనుల్లో చాలామందికి ఉండటానికి కనీసం ఇళ్లు కూడా లేవని.. కాబట్టి ఇళ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని చెప్పారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం చేసేపనులకు బిల్లులను సకాలంలో చెల్లిస్తామని తెలిపారు.

## త్వరలో తెలంగాణలో మీనాక్షీ నటరాజన్ పాదయాత్ర



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

తెలంగాణ ఏఐసిసి ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర పరిగి నియోజకవర్గం నుంచి ప్రారంభమై, ప్రతి నియోజకవర్గంలో 8-10 కిలోమీటర్ల దూరం కవర్ చేస్తూ వారం రోజుల పాటు సాగే పాదయాత్ర షెడ్యూల్ ఈ సాయంత్రం ప్రకటించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, పార్టీలో కొత్త, పాత నాయకుల మధ్య సమన్వయాన్ని కల్పించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే దిశగా పాదయాత్ర సాగనుంది

## ఓటరు తగ్గడం వల్ల బిజెపి గెలిస్తే,

### తెలంగాణలో 31 లక్షల మంది ఓటర్లను తగ్గించడం వల్ల బిజెపి ఎందుకు గెలవలేదు?



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

6.5 లక్షలు పెరిగిన తరువాత జారండ్ ఎందుకు గెలవలేదు బీహార్ యోధులు ఎన్నికలను బహిష్కరిస్తూ నరేంద్రకు లొంగిపోతున్నారు(సరెండర్)?

ఇకపోతే ఉపరాష్ట్రపతి ఎవరు?

ఈ విషయంలో ప్రశాంతంగా ఉండండి, ఎందుకంటే గుజరాత్ సిఎం అంచనా వేయలేకపోయారు? రాజస్థాన్ సీఎం అంచనా వేయలేకపోయారు? మధ్యప్రదేశ్ అంతే కదా? ఛత్తీస్ గడ్ లోనూ ఊహించలేకపోయారు? ఢిల్లీ సీఎం అంచనా వేయలేకపోయారు? కాబట్టి మిత్రులారా, దానిని మాకు వదిలేయండి !!!

## వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న మంత్రి సీతక్క

### తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలు

### 2026 మేడారం మహా జాతరకు 150 కోట్లతో శాశ్వత పనులు చేపట్టడం జరుగుతుంది

### వన దేవతల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు బిఆర్ఎస్ నాయకులు

**ములుగు నివాస్ న్యూస్ జూలై 28**

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ రోజు తాడ్వాయి మండలం లోని శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు అనంతరం తల్లుల ప్రగణనములో రాబోయే 2026 మహా జాతరకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ

కుంభమేళాను తలపించే ఈ సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పటిష్టంగా, ప్రణాళికాబద్ధంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. జాతరలో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ శాఖ సేవలు, రోడ్ల మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక నిధులు కేటాయించిడం జరిగిందని ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది అని ములుగు జిల్లాలో ఈ జాతర జరుగుతుంది.



ముఖ్యంగా.. జాతర సమయంలో భక్తులు, వీఐపీలు బస చేయడానికి వీలుగా మేడారంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు ఆనంతరం తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవస్థాన నిధులు ప్రభుత్వ కార్యక్రమాలకు ఖర్చు పెట్టకూడదువెంకయ్య నాయుడు!

**చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ జులై 28**

తిరుమల శ్రీవారిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంత రం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, వీఐపీల శ్రీవారి దర్శనాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో హిందువులకు స్ఫూర్తి కేంద్రం తిరుమల. భక్తులు సమర్పించే కానుక లను ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలని వెంకయ్య నాయుడు అన్నారు. ప్రభుత్వం రాజకీయ జోక్యం చేసుకోకుండా ఉండాలన్నారు. ప్రతి ఊరిలో గుడి కట్టడా నికి టీటీడీ ముందుకు రావాలని కోరారు. గుడి, బడి లేని ఊరు ఉ ండకూడ దు. బడి కట్టించడం ప్రభుత్వ కర్తవ్యం.. గుడి కట్టించడం దేవస్థానాల ప్రధాన కర్తవ్యం కావాలని సూచించారు.దేవస్థానం నిధులు ప్రభుత్వ కార్యక్ర మాలకు, ఇతరత్రాలకు ఖర్చు పెట్టకూడదు. కేవలం దేవాలయం అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు మాత్రమే వినియోగించాలి,అన్నారు. ప్రజాప్రతినిధులు, వీఐపీలు ఏడాదిలో ఒకేసారి దర్శనా నికి రావాలి. వీఐపీలు తమవారిని



పరిమితంగా దర్శనానికి తీసుకురావాలి. అలాచేస్తే సామాన్య భక్తుల కు ఇబ్బంది కలుగకుండా ఉంటుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

## ఇంద్రకీలాద్రిపై సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ దసరా ఉత్సవాలు మూలా నక్షత్రం రోజు పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ నివాస్ న్యూస్ జూలై 28**

దేశవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన విజయవాడలో ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నరాత్రుల ఉత్సవాలకు సంబంధించి నిర్వహణ వివరాలను ఆలయ ఈవో శీనానాయక్, వైదిక కమిటీ సభ్యులు ప్రకటించారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ 11 రోజుల పాటు దసరా ఉత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్?ను ఆవిష్కరించారు. దసరా ఉత్సవాల అన్ని రోజులు నగరోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

పట్టు వస్త్రాలను సమర్పించనున్న సీఎం

సెప్టెంబర్ 29వ తేదీ మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని స్పష్టం చేశారు. ఈ ఏడాది కొత్తగా కాత్యాయని దేవి అలంకరణ ఉంటుందని తెలిపారు.

సెప్టెంబర్ 22వ తేదీన బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణ,
సెప్టెంబర్ 23వ తేదీన గాయత్రీ దేవి అలంకరణ,
సెప్టెంబర్ 24వ తేదీన అన్నపూర్ణా దేవి అలంకరణ,
సెప్టెంబర్ 25వ తేదీన కాత్యాయని దేవి అలంకరణ,
సెప్టెంబర్ 26వ తేదీన మహాలక్ష్మీ దేవి అలంకరణ,



సెప్టెంబర్ 27వ తేదీన లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణ,
సెప్టెంబర్ 28వ తేదిన మహాచండీ దేవీ అలంకరణ,
సెప్టెంబర్ 29వ తేదీ మూలా నక్షత్రం రోజున సరస్వతీ దేవి అలంకరణ,
సెప్టెంబర్ 30వ తేదీన దుర్గాదేవి అలంకరణ,
అక్టోబర్ 1వ తేదీన మహిషాసురమర్ధినీ దేవి అలంకరణ,
అక్టోబర్ 2వ తేదీన రాజరాజేశ్వరీ దేవి అలంకరణ ఉంటుందని, అదే విధంగా సాయంత్రం తెప్పోత్సవం ఉంటుందని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.

## ఉపాధ్యాయులకు విద్యేతర కార్యక్రమాలు అప్పగించొద్దు

అమరావతి : పాఠశాల విద్యాశాఖకు సంబంధం లేని కార్యక్రమాలను ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అప్పగించొద్దని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివి, మోడల్, రెసిడెన్షియల్, జిల్లా, మండల, మున్సిపల్ పాఠశాలల్లోని సిబ్బందిని ఉపయోగించొద్దని జిల్లా కలెక్టర్లకు సోమవారం కార్యదర్శి కోన శశిధర్ మెమో జారీ చేశారు. పాఠశాల విద్యాశాఖ హెచ్ఒడి అనుమతి లేకుండా విద్యేతర కార్యక్రమాలను అప్పగించొద్దన్నారు.

## ప్రకృతి పరిరక్షణ దినోత్సవం రోజు మొక్క నాటిన విశ్వామిత్ర చౌహాన్




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని రేగళ్ల వెళ్లే మార్గంలో ఉన్న అడవుల్లో ప్రకృతిలో భాగమైన పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ సీడ్ మాన్ హరినాథ్ గారితో కలిసి ఎర్రచందనం మొక్కలు నాటారు అనంతరం తాము వేసవిలో అడవుల నుండి సేకరించినటువంటి గింజలను ఇటీవల వర్షాకాలంలో అడవుల్లో చల్లడం జరిగింది ఆ విత్తనాల నుండి మొలకెత్తినటువంటి మొక్కలను పరిశీలించారు కొన్ని వేల గింజల మొలకలు వచ్చాయి వాటిని చూస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ ప్రకృతి నుండి మనం ఏం తీసుకున్నామో తిరిగి ప్రకృతికి మనం అదేవిధంగా ఇవ్వాలని అన్నారు మానవ మనుగడ ప్రకృతితో మామేకమై ఉందన్నారు సమస్త జీవులకు ప్రకృతి జీవనాధారం అని ప్రకృతిని రక్షిస్తేనే మనం రక్షింపబడతాం అని అన్నారు ప్రకృతిలో భాగమైనటువంటి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలన్నారు

## మాగనూర్ లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో.వైభవంగా నాగదేవతల పునప్రతిష్టాపన



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ0మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సోమవారం నాగ దేవతలు పునర్ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నాగదే వతలను ప్రతిష్టించి వేద పండితులు కిష్టాయా చారి సంప్రోక్షణ చేసి పూజ కార్య క్రమాలు నిర్వహిం చారు.ఈ ప్రతిష్టాపన వేడుకల్లో ఆలయ పూజారి ప్రభు, ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కోశాధికారి కే కృష్ణయ్య,, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ ,మాజీ సర్పంచ్ రాజు గ్రామ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉజ్జల్లి వెంకటయ్య, కమ్మరి దేవేంద్రప్ప, మ్యాకలి నరేష్, శరణప్ప, భక్తు లు,మహిళలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం బృహప్రణాళిక వేగవంతం గా పూర్తిచేసి పనులు ప్రారంభించండి

## ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 28**

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించాను. ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించాను. ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా పార్కును అభివృద్ధి చేయాలి. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించడం జరిగింది

## నేడు నీటి విడుదల

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ ప్రాజెక్టు ట్రస్ట్ గేట్లను మంగళవారం ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు అధికారులు సోమవారం తెలిపారు. జులైలో గేట్ల ఎత్తివేత 2007 తర్వాత ఇప్పుడే కావడం గమనార్హం. సాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండడంతో ప్రాజెక్టు అధికారులు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సాగర్ గేట్లను మంగళవారం ఉదయం 10 గంటలకు తెరిచి దిగువ కృష్ణకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలంగాణ సాగర్ ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి సూపరిండెంట్ ఇంజినీర్ మల్లికార్జున్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సాగర్ జలాశయం పూర్తి స్థాయినీటి నిల్వ 312 టిఎంసిలు కాగా సోమవారం రాత్రికి 297 టిఎంసిలకు చేరింది. గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585 అడుగుల వద్ద ఉంది. ఎగువ నుంచి 1,47,195 క్యూసెక్కుల నీరు వస్తుండగా 43 వేల క్యూసెక్కులు కాల్వలకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు 35,937 క్యూసెక్కులు వస్తుండగా 10 వేల క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజికి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి 12,075 క్యూసెక్కులు ఎగువ నుంచి వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు.ఇదిలా ఉండగా ఎగువ కృష్ణా ప్రాంతంలోని జలాశయాలు పూర్తిస్థాయిలో నిండడంతో శ్రీశైలానికి భారీగా నీరు వస్తోంది.

## మావోయిస్టుల స్మారక చిహ్నాలను కూల్చేసిన భద్రతా బలగాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లాలో మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్మించిన స్మారక చిహ్నాలను భద్రతా బలగాలు కూల్చివేశాయి. కాహ్చెనార్ గ్రామ సమీపంలో మావోయిస్టులు నిర్మించిన మూడు స్మారక చిహ్నాలను CRPF 195వ బెటాలియన్ గుర్తించి ధ్వంసం చేసింది. ప్రజలు అక్కడకు వెళ్లి నివాళులు అర్పించకుండా ఉండేందుకే ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం.

## జమ్మూ కాశ్మీర్?లో భారీ ఎన్ కౌంటర్పహల్గాం టెర్రర్ ఎటాక్ నిందితులు హతం?




**జె / కె హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భారత భద్రతా దళాల కాల్పుల్లో ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు. చనిపోయిన ముగ్గురు ఉగ్రవాదులు దేశంలో సంచలనం సృష్టించిన పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్నవారిగా సమాచారం. ఘటన స్థలంలో ఆపరేషన్ కొనసాగుతోందని.. పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తామని ఇండియన్ ఆర్మీ తెలిపింది. 2025, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్?లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమంలో 26 మంది చనిపోయారు. పహల్గాం టెర్రర్ ఎటాక్ నిందితులను మట్టుబెట్టడం కోసం ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ మహాదేవ్ చేపట్టింది. ఈ ఆపరేషన్లో భాగంగా సోమవారం (జూలై 28) శ్రీనగర్‌లోని దచిగామ్ నేషనల్ పార్క్ దగ్గర హర్వాన్-లిద్వాస్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారం మేరకు ఆర్మీ, సీఆర్?పీఎఫ్, స్థానిక పోలీసులు కలిసి జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా దళాలు కార్డ్ సెర్చ్ చేస్తుండగా ఉగ్రవాదులు కంటబడ్డారు. వెంటనే ముగ్గురు ఉగ్రవాదులను భారత సైన్యం చుట్టుముట్టింది. దీంతో భారత బలగాలపై కాల్పులు జరిపారు ఉగ్రమూకలు. ఇండియన్ ఆర్మీ కూడా కౌంటర్ ఫైరింగ్ జరిపింది. ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు జరిగాయి. భద్రతా దళాల కాల్పుల్లో ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు. ఎన్ కౌంటర్లో చనిపోయిన ఉగ్రవాదులు పహల్గామ్ ఉగ్రవాద దాడితో సంబంధం ఉన్నవారని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఘటన స్థలంలో ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?పై సోమవారం (జూలై 28) పార్లమెంట్లో చర్చ జరగబోతున్న తరుణంలో పహల్గాం టెర్రర్ ఎటాక్ నిందితులను భద్రతా దళాలు మట్టుబెట్టడం గమనార్హం

## హైదరాబాద్‌కు మీనాక్షి నజరాజన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సోమవారం హైదరాబాద్ రానున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోనే ఉంటూ.. పార్టీ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సమావేశాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా స్థానిక ఎన్నికల గురించి చర్చించనున్నట్లు సమాచారం. జిల్లాల వారీగా అక్కడి పరిస్థితులపై సమీక్షించనున్నారు.

## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

**రాష్ట్ర కేబినెట్ నేడు భేటీ కానుంది. సీఎం**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

రేవంత్ రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశంలో రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలపై ప్రధానంగా చర్చ జరగనుంది. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్, ప్రైవేటు క్యాబ్ సేవల నిర్వహణ, వర్షాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. గిగ్ వర్కర్స్ బిల్లు, గో సంరక్షణ విధివిధానాలకు ఆమోద ముద్ర వేయనుంది.

## కబ్జాకు గురవుతున్న కోపుల కుంట పట్టించుకోని సంబంధిత అధికారులు..







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 28నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని కోపులకుంట చెరువు కొంత మంది అక్రమార్కులు కలిసి గుట్టుచప్పుడు కాకుండా కబ్జా చేస్తున్నారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని సర్వే నంబర్ 551 లోని కోపుల కుంట చెరువు శిఖం భూమిపై రెవెన్యూ, మున్సిపల్ అధికారుల కండ్లు గప్పి యథేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారు. ఈ నిర్మాణాలు మున్సిపల్ అధికారుల కనుసన్న ల్లో జరుగుతున్న అధికార యంత్రాగం నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నట్లు స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా జరుగుతున్న నిర్మాణాల విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపాల్టీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కోపులకుంట చెరువు భూమికి సంబంధించి ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ పట్టణ ప్రణాళిక శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి జరుగుతున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అవసరం అధికారులపై ఉందని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా యాద్గార్‌పల్లి గ్రామాల్లో అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం జరుగుతున్నది. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు....

## మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు....



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ ఐఎఎస్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు ఈ డి డి కేసులను ఫాలోఅప్ చేయాలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు నివారించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవలన్నారు. ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. దివ్యాంగులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించి ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా, ఈ-ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే ఏ బి హెచ్ ఏ కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి (టి బి) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఉమాగౌరి, సంబంధిత మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## మూసాపేట్లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరీతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం కూకట్ పల్లి మండలం మూసాపేట్ లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరీతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రోజుకు ఎంతమంది ఓపి పేషెంట్లు వస్తారని నమోదు ఏవిధంగా రిజిష్టర్ చేస్తున్నారని ఆన్లైన్లో పరిశీలించారు. ఏ ఎన్ సి, బీపీ, షుగర్ పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారా అని సీజనల్ వ్యాధులపై ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారా అని, డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ల ఓపి నమోదు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పేషంట్లు వస్తున్నారని అడిగారు. సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంటున్నాయా అని, మందులను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. టిబి, ల్యాప్రోసి పేషంట్లు ఎంత మంది ఉన్నారని, ఎన్ సిడి కేసులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించిరోజుకు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టరు అడిగారు. యూపీహెచ్ఎస్ బోర్డు పేరు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా పెట్టాలని కలెక్టరు మెడికల్ ఆఫీసర్ కు సూచించారు....

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (80) దరఖాస్తులు స్వీకరించారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (80) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# హరిద్వార్‌లోని ఆలయంలో తొక్కిసలాట ఆరుగురి మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్ లోని మన్సాదేవి ఆలయం వద్ద అపశ్రుతి చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని.. ఆలయం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ షాక్ కారణంగా భయభ్రాంతులకు గురైన భక్తులు ఒక్కసారిగా పరుగులు పెట్టడంతో తొక్కిసలాట జరిగి ఉండొచ్చని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నట్లు గర్వాల్ కమిషనర్ తెలిపారు. విద్యుత్ షాక్‌కు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి (%ూబంష్ట్రఝితీ ాఱఅస్త్రష్ట్ర ణష్టుఝఎఱ%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది బాధాకరమైన విషయమని.. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని తెలిపారు.

# నేడు ఆపరేషన్ సిందూర్పై చర్చ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఆపరేషన్ సిందూర్పై పార్లమెంట్లో సోమవారం నుంచి చర్చ జరగనుంది. ఈ చర్చకు కేంద్ర 16 గంటల సమయం కేటాయించింది. ఈరోజు లోక్సభలో, రేపు రాజ్యసభలో చర్చ సాగనుంది. విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన ప్రధాని మోదీ సోమవారం సభకు వచ్చే అవకాశం ఉంది. రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ఈ చర్చలో పాల్గొంటారు.

# కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ వర్తించేలా చర్యలు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి అర్హులైన ప్రతిఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఇప్పటికే జిల్లాల్లోని అర్హులను గుర్తించిన ప్రభుత్వం వారికి కొత్త కార్డులు పంపిణీ చేసే ప్రక్రియను చేపట్టింది. తాజా రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అమలు చేస్తున్న వివిధ గ్యారంటీలను కొత్త రేషన్ కార్డుదారులకు కూడా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుదారు లకు ప్రభుత్వం పథకాలు అందించేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ప్రతి పథకంతోపాటు ఆరోగ్యశ్రీ కింద చికిత్సకు కూడా రేషన్ కార్డు తప్పని సరి కావడంతో కొత్తగా కార్డులు పొందుతున్న వారికి ప్రభుత్వ పథకాలు అందేలా యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం రెడీ చేస్తుంది, రాష్ట్రంలో ఇంతకుముందు 9.10లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండగా.. 2.84కోట్ల మంది వివిధ స్కీమ్ ల కింద లబ్ధిదారు లుగా ఉన్నారు. అయితే, ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్తగా 3.50లక్షల కుపైగా రేషన్ కార్డులు మంజూరు చేసింది. మొత్తంగా ఏడు లక్షల కుటుంబాలకు కొత్తగా కార్డులు ఇవ్వనుంది. వీటికింద దాదాపు 30లక్షల మందికిపైగా లబ్ధిదారులు ఉంటారని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు వీళ్లందరికీ ప్రభుత్వం గ్యారంటీలు, ఆరోగ్యశ్రీ అందేలా రేషన్ కార్డులతో అనుసంధానించనున్నారు. కొత్త రేషన్ కార్డుదారులం దరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మీ, చేయూ త తదితర పథకాలకోసం వీళ్ల నుంచి దరఖాస్తులను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తం గా స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వాళ్ల వివరాలను నమోదు చేయనున్నారు. తద్వారా లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా రేషన్ కార్డులు పొందినోళ్లు ఆరోగ్యశ్రీ పథకం ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి జాప్యం లేకుండా చూసేందుకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఇప్పటికే స్పెషల్ సెల్ ఏర్పాటు చేసింది. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలు సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటుంది.

# ఇకనుండి ప్రతీ పల్లెటూరికి ఒక వైన్స్

**మద్యం అమ్మకాలు పెంచేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

వరుస ఎన్నికలు ఉండడంతో ముందస్తు నోటిఫికేషన్లు జారీ చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు ప్రతీ జిల్లాలోని మేజర్ పంచాయితీలకే పరిమితమైన వైన్స్ షాపులను ప్రతీ గ్రామానికి విస్తరించాలని నిర్ణయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరుసగా ఎన్నికలు ఉండడంతో ముందుగానే నోటిఫికేషన్లు ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల వారికి కూడా అవకాశం కల్పించేలా కొత్త పాలసీ రూపొందించాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మండల పరిధిలో తక్కువ అమ్మకాలు ఉన్న వైన్స్ షాపులను గుర్తించి వాటిని గ్రామ స్థాయికి మార్చాలని నిర్ణయించిన ప్రభుత్వం ఏ4 దుకాణాలకు ప్రస్తుతం 2 ఏండ్లు ఉన్న లైసెన్స్ గడువును 3 ఏండ్లకు పెంచేలాగా, దరఖాస్తు ధరను రూ.3 లక్షలకు పెంచి ఆదాయం రెట్టింపు చేసేలాగా ప్రణాళికలు సిద్ధం చేయనున్న ఎక్సైజ్ శాఖ ప్రభుత్వం తమపై భరించలేని టార్గెట్ పెడుతుందని, 24 గంటలు మద్యం విక్రయిస్తేనే ఆ టార్గెట్ చేరుకోగలమని వాపోతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు


# సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి అనూహ్య స్పందన



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 28**

సింగపూర్ సహా సమీపంలోని 5 దేశాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు సీఎం చంద్రబాబు రాకకు ముందే తెలుగువారితో నిండిపోయన ఆడిటోరియం ప్రధాన ఆడిటోరియం నిండి పోవడంతో అనుబంధంగా ఉన్న ఆడిటోరియంలోకి సభికుల తరలింపు ఐదు గంటల పాటు అత్యంత ఉత్సాహభరితంగా సాగిన తెలుగు డయాస్పోరా కార్యక్రమం భార్యాపిల్లలు, స్నేహితులతో కలిసి వచ్చిన ఎన్ఆర్ఐలు కార్యక్రమం అనంతరం దాదాపు 2,500 మందితో సీబీఎన్ ఫోటో సెషన్ రెండున్నర గంటలపాటు ఓపిగ్గా నిలబడి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగిన సీఎం వేదికపైనే ఉండి ప్రతి కుటుంబం ఫోటోలు దిగేలా సహకరించిన మంత్రి నారా లోకేష్ సీఎంతో మాట్లాడి వారి అభిప్రాయాలను, వారి సమస్యలను పంచుకున్న తెలుగువారు. పిల్లలతో తెలుగు డయాస్పోరా హాజరైన మహిళలను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.


# సింగపూర్‌లో రెండోరోజు సీఎం చంద్రబాబు బృందం పర్యటన



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 28**

సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రితో భేటీ సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించనున్న సీఎం పోర్ట్‌ఆధారిత అభివృద్ధిని పరిశీలించనున్న చంద్రబాబు బిజినెస్ ఫోరమ్ రోడ్‌షోలో పాల్గొననున్న చంద్రబాబు

# స్టీల్ ప్లాంట్ జీఎం ఇంట్లో భారీగా విదేశీ మద్యం స్వాధీనం




**విశాఖపట్నం నివాస్ న్యూస్ జూలై 28**

స్టీల్‌ప్లాంటులో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రవికుమార్ ఇంట్లో భారీగా విదేశీ మద్యంతోపాటు డిఫెన్స్, ఇతర రాష్ట్రాలకు చెందిన 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు. పీఎం పాలెంలోని ఎంవీవీ సిటీలో ఫ్లాట్ నంబర్ 8088లో విదేశీ మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ముసలనాయుడు బృందం శనివారం సోదాలు ఆయన ఇంట్లో 18 విదేశీ, 16 డిఫెన్స్, ఒడిశా, గోవా మద్యం సీసాలు ఒక్కొక్కటి, తెలంగాణ మద్యం సీసాలు 11, హరియాణ రాష్ట్ర మద్యం బాటిళ్లు ఏడు, మహారాష్ట్రకు చెందినవి రెండు స్వాధీనం చేసుకున్న పోలీసులు రవికుమార్ పరారీలో ఉండడంతో గాలిస్తున్న ఎక్సైజ్ పోలీసులు.

# ప్రెస్ అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వర్ రావు ని కలిసిన రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్..





హనుమకొండ జిల్లా జూలై 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్. సోమవారం వరంగల్ లో ప్రెస్ అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వర్ రావు ను కలిసి ఆగస్టు 4,5 తేదీలలో హైదరాబాదులో జరిగే శిక్షణ తరగతుల ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైబల్ జర్నలిస్టుల లిస్టును అందించారు. వీరితోపాటు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్,హన్మకొండ మాజీ జిల్లా అధ్యక్షులు గుగులోతు హుస్సేన్ నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య శ్రావణ్ నాయక్, లావుడియా రాజు నాయక్, సిద్దు నాయక్, ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....

# ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడిస్తాం: భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య

**విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లించకపోతే ఊరుకునేది లేదని హెచ్చరిక**

**వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన :డాక్టర్ వివేక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్**

**నివాస్ న్యూస్ పాల్వంచ**



భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు విడుదల చేయాలని, పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టరేట్ నిర్వహించారు. తొలుత కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలో మూతపడుతున్నాయని, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, 5 నెలల కాలంలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలని, రాష్ట్ర యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన పథక పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోనున్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం,కేళోత్ సాయి కుమార్,మాలోత్ శాంత్ కుమార్,గుగులోత్ సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్, సిహెచ్ రామచరణ్,గుగులోత్ శివ వర్మ,దేవేందర్,వీరేష్,దినేష్, దిలీప్,జవహర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# బలవంతపు సేకరణ ఆపండి. భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. కలెక్టరేట్ ముట్టడికి కదం తొక్కిన భూ నిర్వాసితులు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కు భూసేకరణ చేస్తున్న ప్రభుత్వం రైతుల చేత బలవంతంగా ప్రలోభాలతో మోసంతో భూ సేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయమైన పరిహారం అంది ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. సోమవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ నుంచి భూ నిర్వాసితులు పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరారు . అయితే శాసనపల్లి రోడ్డులో పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే రోడ్డుపై బైఠాయించి మూడు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఆర్డిఓ రామ్చందర్ రైతులను బెదిరించడం సరైనది కాదని అన్నారు. బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా బేసిక్ ధరను నిర్ణయించి 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . కనుక బేసిక్ ధర నిర్ణయించాలి అంటే కమిషన్ వేయాలన్నారు . ప్రాజెక్టు పరిధిలో భూమిని కోల్పోతున్న దాదాపు 20 గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అన్యాయంగా ప్రభుత్వం సేకరించవద్దని తమకు న్యాయమైన పరిక పరిహారం ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు. భూ నిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి అధ్యక్షులు మచ్చేందర్ మాట్లాడారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేదాకా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. రైతులను ప్రలోభపరిచి మోసగించో కొద్దిమంది భూ నిర్వాసితుల చేతిలో చెక్కులు పెట్టి ఇక మేము ఇస్తున్నమంటూ ఆర్భాటాలు చేయడం సరైంది కాదన్నారు . ప్రభుత్వముకు చిత్తశుద్ధి ఉంటే రైతుకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట జిల్లాకు ప్రాజెక్టు తప్పనిసరి అవసరమని మన ప్రాంతానికి నీళ్లు అవసరమని అదే సమయంలో భూనిర్వాసితులకు కూడా సరైన న్యాయం చెల్లించాలని కోరుతున్నామని తెలిపారు. గత 14 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ప్రసంగిస్తూ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రసంగించారు . భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని ఉన్నారు. ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మద్దతు తెలిపి మాట్లాడారు. అదేవిధంగా కానుకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప, భూనిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు టి ధర్మరాజు,ఆంజనేయులు, సింగారం హనుమంతు, అంజప్ప , లక్ష్మీకాంత్, కేశవ్, రవి, రాఘువేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,తరుణ్,శ్రీనివాస్ రెడ్డి, మోహన్ , మహేష్ కుమార్ గౌడ్,రామకృష్ణ, జిలాని తదితరులు మాట్లాడారు. కలెక్టర్ ధర్నా దగ్గరకు రావాలని లేదంటే కలెక్టరేట్ తామే వెళ్తామని రైతులు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో రాస్తారోఖో దగ్గరకు కలెక్టర్ సచిన్ గంగ్వార్ రాగ అయనకు వినతి పత్రం అందజేశారు. న్యాయమైనాపరిహారం అందివ్వాలని కోరారు. మీరు విన్నవించిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆందోళనను విరమించారు

# ఆపరేషన్ మహాదేవ్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28 పార్లమెంట్ లో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆపరేషన్ సింధూర్ పై చర్చ ప్రారంభించిన కొద్దిసేపటికే ఆపరేషన్ మహాదేవ్ పేరుతో ఉగ్రవాదులను మట్టుపెట్టిన భారత సైన్యం పహల్గామ్ ఉగ్రదాడికి సూత్రధారులైన ముగ్గురు ఉగ్రవాదులను కొద్దిసేపటి క్రితం కాల్చి చంపిన భారత సైన్యం



# ఈనెల 31 నుంచి పాదయాత్ర చేయనున్న కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ప్రతి నియోజకవర్గంలో ఎనిమిది నుంచి పది కిలోమీటర్ల పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగనున్న పాదయాత్రకు ఇవాళ సాయంత్రానికి షెడ్యూల్ విడుదల.

# అరుదైన రికార్డ్ సృష్టించిన సీఎం యోగి ఆదిత్యనాథ్



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అరుదైన రికార్డు సృష్టించారు. ఆయన 8 ఏళ్ల 132 రోజులు సీఎంగా కొనసాగుతూ, గోవింద్ వల్లభ్ పంత్ (8 ఏళ్లు 127 రోజులు) రికార్డును అధిగమించారు. ఈ మైలురాయితో యూపీకి అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన రికార్డును కలిగి ఉన్నారు. మార్చి 19, 2017న మొదట సీఎంగా ప్రమాణ స్వీకరించిన యోగి, వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు.

# ఆగస్టు 3న నీట్ పీజీ ఎంట్రన్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

దేశవ్యాప్తంగా ఆగస్టు 3న నీట్–పీజీ పరీక్ష నిర్వహించేందుకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 9 నుంచి 12:30 వరకు ఒకే షిఫ్టులో పరీక్ష ఉంటుంది. విద్యార్థులు 45 నిమిషాల ముందే సెంటర్లకు చేరుకోవాల్సి ఉంది. జులై 31 నుంచి అడ్మిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి. ఫలితాలు సెప్టెంబర్ 3న విడుదల కానున్నాయి.

# రెండు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలురాష్ట్ర ఎన్నికల సంఘానికి పంచాయతీరాజ్ శాఖ ప్రతిపాదన




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 28**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్ పి.టి.సి గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదించింది. గత స్థానిక సంస్థల ఎన్నికలు మూడు దశల్లో జరిగగా ఈసారి రెండు దశల్లో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ఈసికి తెలిపింది. దీనికి అనుగుణంగా అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని సీఈవోలు, డీపీవోలకు ఆదేశాలిచ్చింది. ఎన్నికల నిర్వహణకు ప్రణాళికను రూపొందించాలని సూచించింది.

# కాళేశ్వరం కేసీఆర్ ఆస్తి కాదు తెలంగాణ ప్రజల సొత్తు కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

తెలంగాణ వచ్చే 100 ఏళ్ల పాటు హైదరాబాద్‌కు తాగునీటి కరువు లేకుండా ముందుచూపుతో కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని కేటీఆర్ కొనియాడారు. 'ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలే మేడిగడ్డలో ఏదో చేశారు. అందుకే అక్కడ ప్రమాదం జరిగిందన్న అనుమానం ఉంది. కాళేశ్వరం కట్టిందే రూ.80 వేల కోట్లతో అయితే రూ.లక్ష కోట్ల అవినీతి ఎక్కడిది? ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం కేసీఆర్ సొంత ఆస్తి కాదు.. తెలంగాణ ప్రజల సొత్తు' అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయ మూర్తులు కేంద్రం ఆమోదం, రాష్ట్రపతి ఉత్తర్వులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల కొరతను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సుప్రీంకోర్టు కోలీజియం ఇటీవల చేసిన సిఫారసులను ఆమోదించిన కేంద్రం, నలుగురు కొత్త జడ్జిల నియామకాఈ నియామకాలతో గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్‌లను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించారు. వారు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుప్రీంకోర్టు కోలీజియం ఈ నియామకాల కోసం అభ్యర్థుల న్యాయ అనుభవం, నిబద్ధత, నైపుణ్యం వంటి అంశాలను విపులంగా పరిశీలించిన అనంతరం పేర్లు సిఫారసు చేసింది. కేసుల సంఖ్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఈ కొత్త నియామకాలు హైకోర్టు పనితీరును మెరుగుపరిచే అవకాశం ఉన్నదని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయంతో హైకోర్టు కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.న్ని ఆమోదిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

# సృష్టి ఫర్టిలిటీ సెంటర్ ఘటనపై సుమోటో కేసు నమోదు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

తెలంగాణ హైదరాబాద్‌లోని సృష్టి ఫర్టిలిటీ సెంటర్ ఘటనపై రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ (TGHRC) సుమోటో కేసు నమోదు చేసింది. వచ్చే నెల 28లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు నాగర్ కర్నూల్ జిల్లా జ్యోతిబా పూలే సంక్షేమ హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపైనా కేసు నమోదు చేసింది. ఆగస్టు 28లోగా రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(CS)ని ఆదేశించింది.

# పెంజెర్ల లో యువతి హత్య

## సొంత అక్కని హత్య చేసిన తమ్ముడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సొంత అక్కని హత్య చేసిన తమ్ముడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మృతదేహాన్ని తరలించిన పోలీసులు. దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# తిరగబడ్డ ప్రియురాలు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 28**

ఇంటికి పిలిచి ప్రియుడిని లేపేసిన ఇల్లాలునెల్లూరులో మరో దారుణం వివాహేతర సంబంధాలతో పచ్చని కాపురాన్ని నాశనం చేసుకుంటున్నారు కొంతమంది దంపతులు. ఈ అక్రమ సంబంధాలు చివరకు హత్యలకు దారితీస్తున్నాయి. తాజాగా నెల్లూరులో మరో దారుణం చోటు చేసుకోంది. ఇంటికి ప్రియుడిని పిలిచి మరీ లేపేసింది ఓ ఇల్లాలు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తరుణ్ తేజ్ అనే వ్యక్తికి ప్రవళికతో పెళ్లి కాగా ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే తరుణ్ కు మాధవి అనే మరో మహిళతో పరిచయం ఏర్పడగా అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది.

ప్రవళిక సంచలన ఆరోపణలు

అయితే ఎప్పటిలాగే మాధవి ప్రియుడు తరుణ్ తేజ్ ఇంటికి పిలిచింది. కానీ అదే ఇంట్లో తరుణ్ తేజ్ హత్యకు గురయ్యాడు. అయితే దీనిపై తరుణ్ తేజ్ భార్య ప్రవళిక సంచలన ఆరోపణలు



చేసింది. తన భర్తను మాధవితో పాటుగా మరికొందరు కలిసి హత్య చేసి దానిని ఆత్మహత్యగా చిత్రీకరించారని పోలీసులుకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్నీ వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీకాళహస్తిశ్వర ఆలయంలో సర్పపూజలు చేస్తుండగా ప్రత్యక్షమైన భారీ నాగుపాము

## అసలేం జరిగిందంటే.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 2**

తిరుపతి జిల్లాలోని పవిత్రమైన శ్రీకాళ హస్తీశ్వర ఆలయంలో చాలా మంది భక్తులు వెళ్లి రాహు, కేతు దోషాలకు పూజలు చేయించుకుంటారు. ముఖ్యంగా ఇక్కడకు వచ్చి రాహు,కేతు దోషాలకు నివారణ పూజలు చేయించుకుంటే వెంటనే దాని రిజల్ట్ పాజిటివ్ గా ఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రీ కాళ హస్తిశ్వర స్వామి అంటే.. శివుడితో పాటు, అక్కడ సుబ్రహ్మణ్యుడు యదార్థంగా వెలిశారని భక్తులు నమ్ముతుంటారు. అందుకే శ్రీకాళ హస్తిశ్వర స్వామి ఆలయంకు వచ్చి ప్రతిరోజున వేలాది మంది రాహు, కేతు దోషాల పరిహారల కోసం పూజలు చేయించుకుంటారు. ఈ క్రమంలో గ్రహణాల సమయంలో కూడా దేశంలోని అన్ని ఆలయాలు క్లోజ్ చేస్తే.. శ్రీకాళ హస్తిశ్వర స్వామి ఆలయం మాత్రం క్లోజ్ చేయరు. ఈ క్రమంలో ఇలాంటి పవిత్రమైన ఆలయంలో రాహు కేతు దోషాల కోసం భక్తులు పూజలుచేసుకుంటుండగా.. భారీ సర్పం ప్రత్యక్షమైంది. దీంతో అక్కడున్న భక్తులు భయంతో పరుగులు తీశారు. శ్రీకాళహస్తి ఆలయంలో రూ.750 టికెట్టు కొనుగోలు చేసి రాహు కేతు పూజల్లో పాల్గొనే మండపం



మెట్ల వద్ద .. ఏకంగా భారీ నాగు పాము హల్చల్ చేసింది. ఈ క్రమంలో భక్తులు భయంతో పరుగులు పెట్టారు. వెంటనే అక్కడున్న సిబ్బంది పాముల్ని పట్టే ఫారెస్ట్ అధికారికి సమాచారం ఇచ్చారు. ఆయన రంగంలోకి భారీ పామును చాకచక్యంగా పట్టుకున్నాడు.ఆ తర్వాత పామును ఒక సంచిలో వేసి దగ్గరలోని అడవిలో తీసుకెళ్లి వదిలేశారు. పామును జాగ్రత్తగా పట్టుకొవడంతో అక్కడున్న అధికారులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో రాహు కేతు దోషాల నివారణ చేసే చోట పాము రావడం శుభసూచకమని అక్కడి పండితులు కూడా చెప్తున్నారు.

# నకిలీ విత్తనాల మాయగాళ్లు !

## రైతు జీవితాల్లో మసక చీకట్లు !
## నకిలీ విత్తనాల పన్నాగం..!
## రైతుల ప్రాణాలతో చెలగాటం..?



నివాస్ న్యూస్ – హైదరాబాద్ ప్రతినిధి జూలై 28, 2025

ప్రజల పక్షాన నిలబడి, నిజం కోసం నిర్భయంగా పోరాడే నాయకుడిగా గుర్తింపు పొందిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది రామచంద్ర రావు , మరోసారి తెలంగాణలో యూరియా సరఫరా అంశంపై వాస్తవాలను బహిర్గతం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపినట్లు ఆధారాలతో ప్రకటించగా, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం సరఫరా తక్కువగానే జరిగిందని చెబుతున్నారు.

ఈ వాదనల నేపథ్యంలో రామచంద్ర రావు జూలై 29న ఖమ్మం జిల్లాలో తుమ్మల ని పబ్లిక్ డిబేట్‌కు ఆహ్వానించిన విషయం తీవ్ర చర్చకు దారి తీసింది.

అయితే ఈ రాజకీయ మాటల యుద్ధం వెనుక అసలు బాధితులు – రైతులు.

నకిలీ విత్తనాల మాయగాళ్లు !

రైతు జీవితాల్లో మసక చీకట్లు !

ములుగు జిల్లా అంతటా – వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఎటూరు నాగారం మండలాల్లో నకిలీ మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేయడం వల్ల సుమారు 1600 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారిలో కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు, పంట నష్టంతో పాటు కుటుంబాల ఆర్థిక భద్రత పూర్తిగా కూలిపోయింది.

ఈ దుస్థితికి మూల కారణమైన బహుళజాతీయ కంపెనీల దళారీలు అయిన గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాసులు పైన ఇప్పటి వరకు పి డి యాక్ట్ కానీ, బి ఎన్ ఎస్ 108 నాన్ బెయిలబుల్ సెక్షన్ ప్రకారం కానీ ఒక్క కేసు



కూడా నమోదు కాలేదు.

ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రతిబింబం, రైతన్నల కన్నీటికి విలువలేని పాలనకు పరాకాష్ట.

చెక్కుల దగా – నష్టపోయిన రైతన్నల ఆశల బంగారం?

జూలై 7న రైతులకు ఇవ్వబడ్డట్లు చెప్పిన రూ. 4 కోట్ల విలువైన చెక్కులు బ్యాంకులు తిరస్కరించాయి. నేటికీ ఒక్క రూపాయి కూడా వారి ఖాతాల్లో జమ కాలేదు. చెక్కులు ఇచ్చిన ప్రభుత్వ యంత్రాంగం నిబద్ధతేంటి? అసలైన సంక్షేమం మాటలతో నెట్టేయడమేనా?

ప్రేమ ఉంటే పరిహారం ఇవ్వండి – దోషులపై చర్య తీసుకోండి!

ప్రభుత్వం నిజంగా రైతుల పక్షాన ఉందని చెప్పాలంటే, బాధిత కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలి. నకిలీ విత్తనాల ముఠాలను శిక్షించాలి. లేకపోతే ప్రజల విశ్వాసం శాశ్వతంగా కోల్పోతారు.

రామచంద్ర రావు స్పష్టత – ప్రజల్లో నమ్మకం!

రైతుల ఆవేదనకు మద్దతుగా నిలుస్తూ, నిజం కోసం పోరాడుతున్న రామచంద్ర రావు వ్యాఖ్యలు, వాస్తవాల ఆధారంగా మాట్లాడుతున్న తీరు ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తోంది.


ఇప్పటికైనా పాలకులు ప్రజల మాట వినాలి, రాజకీయ ప్రయోజనాల కంటే రైతుల ప్రాణాలకు విలువ ఇవ్వాలి.

"నకిలీ విత్తనాల వెనుక నిజాలు – విత్తనం కాదు – రైతునే నాశనం పెద్ద కుట్ర

# మావోయిస్టుల స్మారక చిహ్నాలను కూల్చేసిన భద్రతా బలగాలు

**చతిస్గడ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లాలో మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్మించిన స్మారక చిహ్నాలను భద్రతా బలగాలు కూల్చివేశాయి. కాప్సెనార్ గ్రామ సమీపంలో మావోయిస్టులు నిర్మించిన మూడు స్మారక చిహ్నాలను CRPF 195వ బెటాలియన్ గుర్తించి ధ్వంసం చేసింది. ప్రజలు అక్కడకు వెళ్లి నివాళులు అర్పించకుండా ఉండేందుకే ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం.



# నెల్లూరు జిల్లాప్రైవేట్ ట్రావెల్ బస్సు నిర్లక్ష్యం

కావలి ముసునూరు వద్ద బైకుని ఢీకొన్న ఎస్వీకేబీటి ట్రావెల్ బస్సు



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ జూలై 28**

బస్సు కింద పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడిన ద్విచక్ర వాహన దారుడు పట్టించుకోని బస్సు డ్రైవర్, 36 మంది ప్రయాణికులు కనీసం 108కి కూడా ఫోన్ చేయని ప్రయాణీకులు సమాచారం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు కింద పడిపోయిన ద్విచక్ర వాహన దారుడును బయటికి తీసిన ప్రాణాలు కాపాడేందుకు తీవ్రంగా శ్రమించిన కావలి రూరల్ పోలీసులు,మీడియా ప్రతినిధులు..అప్పటికే మృతి చెందిన వ్యక్తి... విజయవాడ నుంచి బెంగళూరు వెళ్తన్న బస్సు డ్రైవర్ ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 28**

హైదరాబాద్ బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీగా ఆస్తినష్టం జరిగినట్టు సమాచారం. షార్ట్ సర్క్యూ ట్ తోనే ఈ ప్రమాదం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# చిల్లి చికెన్ పేరుతో గబ్బిలాల మాంసం అమ్మకాలు!

**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 28**

కొందరికి చికెన్ ముక్క లేనిదే ముద్ద దిగదు వారంలో ప్రతిరోజు పెట్టిన చికెన్ తింటుంటారు. చికెన్ తో తయారు చేసే వివిధ వెరైటీలను ఇండ్లలోను రెస్టారెంట్లో తింటూనే ఉ ంటాం, చికెన్ వంటకాలు అంటే పడి చచ్చే వారికి నిజంగానే ఇది షాకింగ్ న్యూస్.. ఎందుకంటే చికెన్ పేరుతో గబ్బిలాల మాంసం అమ్ముతున్నారు కొందరు రెస్టారెంట్ల ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు చికెన్ కు బదులు గబ్బిలాల మాంసాన్ని పంపుతున్నారని తెలిసింది. ఈ షాకింగ్ ఘటన తమిళనాడులో వెలుగు చూసింది, గబ్బిలాలను వేటాడి చికెన్ అని చెప్పి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను తమిళనాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలిసిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రంలోని డానిష్ పేట పరిధిలోని తోప్పూర్ రామస్వామి కొండ ప్రాంతంలో తరచుగా తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయని డానిష్ పేట అటవీ కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో ఫారెస్ట్ రేంజర్ విమల్‌కుమార్ నేతృత్వంలోని అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహించారు.. నిజంగానే అక్కడ తుపాకీ కాల్పుల శబ్దాలు వారికి వినిపించాయి.

దీంతో ఏంటని వారు అటవీ ప్రాంతాన్ని మొత్తం గాలించారు. ఈ క్రమంలోనే వారికి కమల్, సెల్వం అనే ఇద్దరు వ్యక్తులు కన్పించా రు. వెంటనే అటవీ శాఖ అధికారులు వారి ఇద్దరిని పట్టుకుని తుపాకీ స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని విచారించగా.. వారు ఎలాంటి విషయాలు చెప్పలేదు. కాకపోతే వారిద్దరూ ఓ హెూటల్ నిర్వహిస్తూ చికెన్ అమ్ముతున్నారు.

దీంతో వారు గబ్బిలాల మాంసంతోనే చికెన్ చేస్తు న్నట్లు అనుమానించిన స్థానికులు అదే నిజమై ఉంటుందని పోలీసులకు



చెప్పారు. ఇలా పెద్ద ఎత్తున ఆరోపణలు రాగా.. పోలీసులు వారిద్దరినీ అరెస్ట్ చేశారు.

అయితే ప్రస్తుతం వారు నోరు మెదపడం లేదని.. తాము ఎలాంటి తప్పు చేయడం లేదని మాత్రమే చెబుతున్నారని పోలీసులు వివరించారు. ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసిన తర్వాతే అసలు విషయాలు తెలుస్తాయని అంటున్నారు. మరోవైపు ఓమలూరు సమీపంలోని పన్నపట్టి పంచాయతీలోని వవ్వాల్‌తోప్పు ప్రాంతంలో ఒక చెట్టుపై లక్షలాది గబ్బి లాలు నివసిస్తున్నాయని.. వాటిని వేటాడటానికి కూడా వీరిద్దరూ ప్రయత్నించినట్లు ఆ గ్రామస్థులు చెబుతున్నారు.


# తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైఅలర్ట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఆగస్టు 3 వరకు మావోయిస్టు పార్టీ వారోత్సవాలు.. మావోయిస్టు వారోత్సవాలతో పోలీసుల అప్రమత్తం.. ములుగు ఏజెన్సీలో కొనసాగుతున్న కూంబింగ్. వెంకటాపురం, వాజేడు ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో వాహనాల తనిఖీలు..

# శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం రెండు గేట్లు ఎత్తి నీటి విడుదల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 28**

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో మరో గేటును ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 1,27,392 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,40,009 క్యూసెక్కులు. రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా 53,764 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,930 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.40 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 201.12 టీఎంసీలుగా నమోదైంది.

# గంజాయి ముఠా గుట్టురట్టు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తెనాలి : యువతను పెడదారి పట్టిస్తున్న గంజాయి ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. 13 మందిని అరెస్టు చేయగా వారిలో నలుగురు మైనర్లున్నారు. వారి నుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. రూరల్ సీఐ ఉమేష్ సిబ్బందితో కలిసి అంగలకుదురు గ్రామ శివారు ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతంలోని నిమ్మతోటల్లో గంజాయి విక్రయిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. జల్సాలకు అలవాటు పడి తక్కువ ధరకు గంజాయిని ఒరిస్సా నుంచి కొనుగోలు చేసి ఇక్కడ అధిక మొత్తానికి విక్రయించి లాభిస్తున్నారని చెప్పారు. సంగం జాగర్లమూడికి చెందిన అబ్దుల్ రషీద్, పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన షేక్ నాగూర్, ముత్తింశెట్టి వారిపాలేనికి చెందిన రాహుత్ సాల్మన్ అలియాస్ కాటరాజు, ఆర్ఆర్ నగర్‌కు చెందిన ఒక మైనర్, ప్రత్తిపాడుకు చెందిన షేక్ గౌస్, ఒరిస్సాకు చెందిన ప్రస్తుతం దాసరిపాలెంలో ఉంటున్న బసంతి నాయక్ అలియాస్ సమీర నాయక్, విజయవాడ గొల్లపూడికి చెందిన గొర్ల వెంకటేష్, నందివెలుగు గ్రామానికి చెందిన షేక్ నసీరుద్దీన్, పట్టణంలోని గంగానమ్మపేటకు చెందిన నూనె విజ్ఞ మణికుమార్ సాయి అలియాస్ గని, ఐతానగర్‌కు చెందిన గుంజి నాగమల్లేశ్వరరావు, ఒక మైనర్, పట్టణంలోని ప్యాడిసన్ పేటకు చెందిన ఒక మైనర్, గంగానమ్మపేటకు చెందిన మరొక మైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఉన్నారు. మహమ్మద్ అబ్దుల్ రషీద్, షేక్ నాగూర్, రాహుత్ సాల్మన్ అలియాస్ కాటరాజు, బాలసాని ప్రభాస్ అలియాస్ పండు గతంలో పలు నేరాలలో నిందితులని, వీరిపై రౌడీషీట్లు, సస్పెక్ట్ సీట్లు ఉన్నట్లు చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, ముఖ్యంగా గంజాయిని వ్యాపారంగా మార్చి, వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికీ వెనుకాడేది లేదని హెచ్చరించారు. గత ఏడు నెలల్లో పోలీసులు 10 గంజాయి కేసుల్లో 53 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.5.25 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో డీఎస్పీ బి.జనార్ధన్‌రావు, సిఐ ఆర్.ఉమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 28**

ఉత్తరాఖండ్, హరిద్వార్ లోని మానస దేవి ఆలయంలో జరిగిన తొక్కేసేలాటలో 8 మంది భక్తులు మృతిచెందగా.. 30 మంది భక్తులు గాయపడి నట్లు తెలిసింది,విద్యుత్ తీగ తెగిపడడంతో భయం తో భక్తులు పరుగులు తీశారు. దీంతో తొక్కిసలాట జరిగింది గాయపడిన భక్తులను ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి విషమం గా ఉన్నట్టు సమాచారం. సోమవారం తెల్లవారు జామున రెండు గంటల సమయంలో జలాభిషేకం ఉత్సవం జరుగుతుండగా కోతులు కరెంట్ తీగను కదిలించాయి. పోలీసులు, విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయ క చర్యలు చేపట్టారు.

# కడపలో పేకాట పాపారావులు



**కడప జిల్లా నివాస్ న్యూస్ జూలై 28**

కడప కమిషనర్ బంగ్లాలోనే పేకాట ఆడుతున్న దృశ్యాలు. ఎవరి అండ చూసుకొని ఉద్యోగులు ఈ విధంగా ప్రవర్తన. కడప కమిషనర్ బంగ్లాలోనే జల్సాలు. ఉన్నత అధికారులు అండదండలు వల్లే అంటు ఆరోపణలు. కమీషనర్ బంగ్లాలో పర్యవేక్షణ లోపం. కమీషనర్ ఆఫీస్ లో చక్రం తిప్పుతున్న ఉద్యోగి ప్రేమ కార్తీక్.

# బహుళ ప్రయోజనాల ఫ్లైఓవర్ నిర్మించాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : ప్రజాభిప్రాయాన్ని సానుకూలంగా స్వీకరించి, ప్రజల ఆమోదయోగ్యమైన శంకర్ విలాస్ ఫ్లైఓర్ నిర్మించాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్, బ్రాడీపేట, అరండల్‌పేట షాపుల యజమానుల సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం శంకర్‌లాస్ సెంటర్‌లో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. జెఎసి నాయకులు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం బహుళ ప్రయోజనాలు కలిగే ఫ్లైఓవర్ నిర్మించకుండా కేవలం 930 మీటర్లకు కుదించి, ఎర్త్‌వాల్ బ్రిడ్జి నిర్మించటం సరికాదన్నారు. ప్రాజెక్ట్ డిజైన్ చేసిన సంస్థ ఇచ్చిన సూచనలు కూడా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవట్లేదన్నారు. బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిడ్జి నమూనా ఇచ్చిన సంస్థ నిర్మాణానికి ముందే రైల్వేగేటు ఏర్పాటు చేయాలని, ప్రజారవాణాకు అడ్డంకులు లేకుండా చేయాలని సూచించిందని అన్నారు. దానిని కూడా ఖాతరు చేయకుండా నిర్మాణ పనులు చేపట్టారన్నారు.





కమలకాంత్ మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన ఆర్డర్‌లో బ్రిడ్జి నిర్మాణానికి ముందే 120 అడుగుల రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని, విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, సర్వీసులైన్లు, టెలిఫోన్ స్తంభాలు తొలగించటం, భూసేకరణ చట్ట ప్రకారం సేకరించాల్సిన భాగాన్ని సేకరించాలని, అర్హులైన వారికి నష్టపరిహారం చెల్లించటం, భూసేకరణ మేరకు భవనాలు తొలగించటం వంటి పనులు పూర్తి చేసిన తర్వాతే బ్రిడ్జి పనులు చేపట్టాలని చాలా స్పష్టంగా చెప్పినా ఇక్కడి యంత్రాంగం ఖాతరు చేయట్లేదని తెలిపారు. ఇదే అంశంపై హైకోర్టును ఆశ్రయించగా విచారణ పూర్తయ్యే వరకూ ఎక్కడి పనులు అక్కడే ఆపివేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉ త్తర్వులను కూడా ఖాతరు చేయకుండా పది రోజుల నుండి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. చట్టాలను, న్యాయస్థానాలను జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు గౌరవించట్లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో జి.వెంకట్రావు, ఏడుకొండలు, కార్తీక్, అవధానుల హరి, యుగంధర్, షాపుల యజమానులు పాల్గొన్నారు.

# మరోసారి టిడిపి, జనసేన మధ్య విభేదాలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గొల్లప్రోలు : పట్టణంలో మరోసారి టిడిపి, జనసేన మధ్య విభేదాలు బయటపడ్డాయి. నగర పంచాయతీ ప్రజల తాగునీటి సరఫరా కోసం కాంట్రాక్టర్, దాత వల్లభశెట్టి సత్యనారాయణ తన భార్య వెంకటరమణ జ్ఞాపకార్థం రూ.4.05 లక్షల విలువ చేసే వాటర్ ట్యాంకర్‌ను బహుకరించారు. సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద వాటర్ ట్యాంకర్‌ను పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభించారు. దాత ఇచ్చిన వాటర్ ట్యాంకర్ ప్రారంభోత్సవానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్‌తోపాటు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్‌ఎన్.వర్మను ఆహ్వానిం చారు. అయితే ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వర్మ ఫొటోను వేయకపోవడంతో పట్టణ టిడిపి అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు, టిడిపి నాయకులు దొమ్మేటి మనోహర్, దువ్వా తాతాజీ, గుల్ల సుబ్బారావు, తదితరులు మున్సిపల్ కమిషనర్ కనకారావుని కలిసి నిలదీశారు. ఫ్లెక్సీలో జనసేన పార్టీకి చెందిన వారి ఫోటోలు వేసి టిడిపి ఇన్‌ఛార్జ్ ఫొటో వేయకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నాయకుడిని ఆహ్వానించి అవమానించడం సరికాదని, తమను



అవమానించేందుకే ఆహ్వానిస్తున్నారా? అని నిలదీశారు. అనంతరం వాటర్ ట్యాంకర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు బహిష్కరించి వెళ్లిపోయారు. దీంతో టిడిపి, జనసేన పార్టీల మధ్య విబేధాలు మరోసారి చర్చానీయాంశం అయ్యాయి. అనంతరం మర్రెడ్డి శ్రీనివాస్ వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభించి మాట్లాడారు.

# మరో ఇంటర్నేషనల్ పాఠశాలగా మూలాపేట బాలికల ఉన్నత పాఠశాల - కమిషనర్ వై.ఓ నందన్





నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పి 4 కార్యక్రమంలో భాగంగా పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు పి. నారాయణ ఆలోచనలతో నెల్లూరు నగరంలో అద్భుతమైన ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కలిగిన ప్రభుత్వ పాఠశాలలకు నెల్లూరు నగరం ఆద్యమించిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రకటించారు. స్థానిక మూలాపేటలోని డి.ఎస్.ఆర్.ఎమ్ మున్సిపల్ పాఠశాలలో (దేవి రెడ్డి శారద ట్రస్ట్ )ఆధ్వర్యంలో అధునాతన నిర్మాణాలు, సౌకర్యాలు కల్పించే దిశగా చేపట్టిన భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలలో కమిషనర్ ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూవి.ఆర్. స్కూల్ ను కొత్తగా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలగా రూపురేఖలు మార్చిన మంత్రి నారాయణ ఆలోచనలతో నెల్లూరు నగరంలోని మూలాపేట డి.ఎస్.ఆర్.యం.ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉండేలా ఉన్నతమైన ఆలోచనలతో మంత్రి నారాయణ చర్యలు చేపట్టి నెల్లూరు నగరంలో వి.ఆర్. స్కూల్ ను ఆధునీకరించి నిరుపేదలకు విద్యా వసతులను కల్పిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణలో భాగంగా డి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూలాపేట గర్ల్స్ హై స్కూల్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాతృత్వంలో స్టోన్ హౌస్ పేట ఆర్.ఎస్.ఆర్. పాఠశాలల్లో ఉన్నత స్థాయి సౌకర్యాలను కల్పించి, సరికొత్తగా తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు. పి 4 కార్యక్రమంలో భాగంగా దాతల ఆధ్వర్యంలో పాఠశాలల్లో జరుగుతున్న ఈ ఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వారి సోదరులు, ట్రస్ట్ సీఈవో సాయి పాల్గొన్నారు.

# మీకు ఇచ్చేది పదవులు కాదు బాధ్యత

- గతంలో వక్ఫ్ బోర్డ్ ద్వారా ముస్లిం లకు ఎటువంటి సంక్షేమం జరగలేదు.
- రాబోవు విద్యా సంవత్సరంలో 500 మందికి ఉచిత విద్య అందించబోతున్నాం.
- ఇందులో ప్రతి వక్ఫ్ బోర్డ్ సంస్థ భాగస్వామ్యం కావాలి.
- మీ సొంత పిల్లలను చదివించిన భావనతో బాధ్యత తీసుకోండి.
- దేవుడి ఆస్తులను చౌకగా కోరుకోకండి, ప్రీమియంగా తీసుకోండి.
- ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఏఎస్, ఐపిఎస్ కోచింగ్ అందిస్తాం.
- నాతో కలిసి నడవండి ముస్లిం సమాజాన్ని ఉన్నతంగా నిలుపుదాం.
- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్





నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి విజయవాడలోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఇందాద్ ఘర్ కాంప్లెక్స్ లోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 5 వ వక్ఫ్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. బోర్డు సమావేశ అనంతరం గత బోర్డు సమావేశంలో నియమించిన పలు ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీల వారితో ఆయన సమావేశం నిర్వహించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మీకు ఇచ్చేది పదవులు కాదని బాధ్యతని ఇస్తున్నామని అన్నారు. గతంలో వక్ఫ్ బోర్డు ద్వారా ముస్లిం సమాజానికి ఎటువంటి సంక్షేమం జరగలేదని అన్నారు. గతంలో ఎంతో మంది దాతలు వేల ఎకరాలు దానం చేసి వెళ్లారు. దాదాపు 70 వేల ఎకరాల భూమిలో 30 వేల ఎకరాలు ఆక్రమణకు గురై మన చేతుల్లో లేకుండా పోయింది. మిగిలిన భూముల్లో దాదాపు 15 వేల ఎకరాలు ప్రభుత్వం అక్వైర్ చేసుకుందని అన్నారు. ముస్లిం విద్యార్థుల కోసం నూతన ఉచిత విద్యా పథకాన్ని ప్రారంభించబోతున్నామని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. రాబోవు విద్యా సంవత్సరంలో 500 మంది ప్రతిభావంతమైన విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ ఉన్నత ఇంటర్మీడియట్ విద్య ను అందించబోతున్నామని తెలిపారు. ప్రతి వక్ఫ్ బోర్డ్ సంస్థ ఆదాయానికి అనుగుణంగా విద్యార్థులను దత్తత తీసుకోవాలని అన్నారు. మీ మీ సంస్థలలో ఆదాయాన్ని పెంచి విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలని అన్నారు. మీ సొంత పిల్లలను చదివించిన భావనతో వారి బాధ్యత తీసుకోండి. దేవుడి ఆస్తులను చౌకగా కోరుకోకూడదని, ప్రీమియం గా తీసుకోవాలని అన్నారు. ఒక విద్యార్థిని సమాజం ఉన్నత చదువు చదివించాలని సమాజానికి తిరిగి మేలు చేస్తాడని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యతోపాటు ఉచిత ఐఏఎస్ కోచింగ్ ను అందిస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని పలుచోట్ల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు నేర్పించి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు. అందరూ నాతో కలిసి నడవండి ముస్లిం సమాజాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెడతా. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

# సిసిఆర్‌సి కార్డు ఉన్నా 'అన్నదాతా సుఖీభవ'కు దూరం



శ్రీకాకుళం బూర్జ :నివాస్ న్యూస్ ప్రతినిధి కౌలు రైతులను అన్నదాతా-సుఖీభవ పథకానికి ప్రభుత్వం దూరం చేసింది. ప్రస్తుతం పంట సాగు హక్కుదారుల పత్రం (సిసిఆర్‌సి కార్డు) ఉన్న వారు, గతంలో రైతు భరోసా అందుకున్న వారు సైతం ఇప్పుడు ప్రభుత్వ సాయానికి నోచుకోలేకపోతున్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసినా ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం వారిని పరిగణనలోకి తీసుకోలేదు. కార్డుల జారీ ప్రక్రియ పూర్తి కాలేదనే సాకుతో వారికి ఈ పథకాన్ని వర్తింపజేయడం లేదు. కౌలు కార్డులు దక్కినా, దాని ఫలితం మాత్రం కౌలు రైతులు పొందలేకపోతున్నారు. విత్తనాల పంపిణీ దాదాపు పూర్తయిన తర్వాత కార్డులు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేకుండా పోతోంది. బ్యాంకు రుణాలూ దక్కడం లేదు. భూ యజమానులు అప్పటికే ఆ భూమిపై రుణం తీసుకోవడంతో కౌలు రైతులకు బ్యాంకర్లు రుణం మంజూరు చేయడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పది లక్షల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జూన్ రెండో వారంలో కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టింది. కౌలు రైతులకు రెండు కేటగిరీల్లో కార్డులను జారీ చేసింది. ఇప్పటివరకు మొత్తం 4,58,987 మందికి జారీ అయ్యాయి. సర్వే నంబర్ల ఆధారంగా 2,86,383 మందికి, భూ సమగ్ర సర్వే జరిగిన చోట ల్యాండ్ పార్శిల్ మ్యాప్ ఆధారంగా 1,72,604 మందికి అందించింది.

# నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కొరవడిన చిత్తశుద్ధి

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఎపి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) డిమాండ్ చేసింది. ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి హరికృష్ణారెడ్డి అధ్యక్షతన విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సదస్సు ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎం రామకృష్ణ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1996లో ఏర్పడిన సంక్షేమ బోర్డులో నేటికీ 29.56 కోట్ల మంది కార్మికులు సంక్షేమ బోర్డుకు కట్టిన డబ్బులు రూ.98 వేలకో ట్లయితే వాటిలో కేవలం రూ.38 వేల కోట్ల ఖర్చు పెట్టినట్లు పార్లమెంట్లో కార్మికశాఖ మంత్రి ప్రకటించారన్నారు.

# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్దం కాని సందిగ్దంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!




నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

# చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్‌మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.

నివాస్ న్యూస్

# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.